


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 140, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 26- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తాం



ఢిల్లీ: 18వ లోక్‌సభ తొలి సమావేశాలు మరికాసేపట్లో ప్రారంభం కాబోతున్నాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు

## శ్రీశైలం వెళ్లే భక్తులకు కీలక సూచన..



ప్లాస్టిక్ వినియోగిస్తే రూ. 1000 జరిమానా

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు



విజయవాడ క్యాంపు కార్యాలయంలో భేటీ

పవన్ కు చిత్ర పరిశ్రమ తరఫున అభినందనలు తెలిపిన నిర్మాతలు

సమావేశంలో పాల్గొన్న ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్

# రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ

- భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట ఎంపీలు
- రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూమిని అప్పగించాలని విజ్ఞప్తి
- కొన్ని జిల్లాల్లో సైనిక్ స్కూల్స్ పెంపు కోసం విజ్ఞప్తి



వివరాలు 2లో..

ఢిల్లీ: రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి వెంట కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితర ఎంపీలు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని వివిధ రక్షణ శాఖ భూముల బదలాయింపుపై విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూమిని అప్పగించాలని కోరారు. అలాగే, కరీంనగర్, రామగుండం కనెక్టివిటీ కోసం రక్షణ శాఖ భూముల అప్పగింతపై కూడా విజ్ఞప్తి చేశారు. ప్యారడైజ్ నుంచి బోయినపల్లి, సుచిత్ర రహదారిలో రోడ్డు చిన్నగా ఉండి, ట్రాఫిక్ జామ్ అవుతుంటుంది. ఈ మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం రక్షణ శాఖ భూమిని అప్పగించాలని కోరారు. అలాగే, కొన్ని జిల్లాల్లో సైనిక్ స్కూల్స్ పెంపు కోసం విజ్ఞప్తి చేశారు.

## నీట్ పీజీ పరీక్ష వాయిదాపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్న కేటీఆర్

ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందని వ్యాఖ్య

ఎన్డీయే అంటే నేషనల్ డిజాస్టర్ అలయెన్స్ అని కొత్త అర్థం

2లో



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నీట్ పీజీ పరీక్ష వాయిదాపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. నీట్ పేపర్ లీకైనా... కేంద్రం జులై 6 నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తోందన్నారు. ఆ తర్వాత ఎలాంటి కారణాలు చూపకుండా నీట్ పీజీ పరీక్షను వాయిదా వేసిందన్నారు. కేంద్రం అసమర్థతే దీనికి కారణమని ఆరోపించారు.

## లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేసిన పురందేశ్వరి, బండి సంజయ్

2లో



తెలుగులో ప్రమాణం చేసిన పురందేశ్వరి, బండి సంజయ్

వీరితో పాటు ప్రమాణం చేసిన ఎంపీ కలియశెట్టి అప్పలనాయుడు

పురందేశ్వరి స్పెషల్ ట్వీట్

లోక్‌సభ సభ్యులుగా దగ్గుబాటి పురందేశ్వరి, బండి ప్రమాణ స్వీకారం చేశారు. ఇద్దరూ కూడా తెలుగులో ప్రమాణం చేశారు. వీరితో పాటు ఎంపీ కలియశెట్టి అప్పలనాయుడు కూడా

# 7 కీలక అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేయాలి

- తొలిసారిగా సమావేశమైన రాష్ట్ర క్యాబినెట్
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మూడున్నర గంటల పాటు సమావేశం
- సీఎం చంద్రబాబు సంతకాలు చేసిన 5 అంశాలకు క్యాబినెట్ ఆమోదం



వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇవాళ తొలిసారి క్యాబినెట్ సమావేశం జరిగింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు మూడున్నర గంటల పాటు క్యాబినెట్ భేటీ సాగింది. అజెండాలోని అన్ని అంశాలకు క్యాబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు సంతకాలు చేసిన ఐదు అంశాలకు మంత్రివర్గం ఆమోదం లభించింది. కాగా, క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులకు రాజకీయ అంశాలపై దిశానిర్దేశం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఇతర మంత్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## నీటి కోసం దీక్ష: క్షీణిస్తున్న ఢిల్లీ మంత్రి 'ఆతిషి' ఆరోగ్యం

తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఢిల్లీకి హర్యానా ప్రభుత్వం మరింత నీటిని విడుదల చేయాలి



## 'కేరళ'ను 'కేరళం'గా మార్చాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం

గతంలోనే కేంద్రానికి తీర్మానం పంపించిన కేరళ ప్రభుత్వం

# మళ్లీ మంచిరోజులొస్తాయి.. ధైర్యంగా ముందుకెళ్దాం

- చెప్పిన మంచి పనులన్నీ చేశాం..
- రాష్ట్రంలో ప్రతీ కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది
- భవిష్యత్ కార్యాచరణలో భాగంగా పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం
- భవిష్యత్ మనదే. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా మన పార్టీ శ్రేణులు అడుగులు వేయాలి



వివరాలు 2లో..

అమరావతి: చెప్పిన మంచి పనులన్నీ చేశాం.. రాష్ట్రంలో ప్రతీ కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, అందుకే ప్రజలకు మన పైనే విశ్వాసం ఉందన్నారు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మూడు రోజులపాటు సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటించిన ఆయన.. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. "ఎవరూ అధైర్యపడొద్దు, రాబోవు కాలం మనదే, ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉంది, భవిష్యత్ మనదే. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా మన పార్టీ శ్రేణులు అడుగులు వేయాలి.

## శ్రీశైల మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్న భట్టివిక్రమార్క



2లో

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఇరురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు వెల్లడి

తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తికి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి

### మూడో దఫాలో మూడు రెట్లు

# అధికంగా పనిచేస్తాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతం పలికారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు కీలక సూచన..

### ప్లాస్టిక్ వినియోగిస్తే రూ. 1000 జరిమానా

శ్రీశైలం : శ్రీశైలం వెళ్లే భక్తులకు, వాహనదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక సూచన చేసింది. శ్రీశైలం – హైదరాబాద్, నాగార్జునసాగర్ – శ్రీశైలం, దోర్నాల – శ్రీశైలం రహదారుల గుండా వెళ్లే భక్తులు.. అటవీ ప్రాంతంలో ఎలాంటి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగించరాదు. ప్లాస్టిక్ వినియోగిస్తే రూ. 1000 వరకు జరిమానా విధించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ దారుల్లో ఆహారం కూడా పడేయొద్దని ఆదేశించింది. శ్రీశైలం – హైదరాబాద్, నాగార్జునసాగర్ – శ్రీశైలం, దోర్నాల – శ్రీశైలం దారులపై కేవలం 30 కిలోమీటర్ల వేగంతో మాత్రమే ప్రయాణించాలని సూచించారు.

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను

# కలిసిన టాలీవుడ్ నిర్మాతలు

అమరావతి: టాలీవుడ్ నిర్మాతల బృందం నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసింది. అల్లు అరవింద్, దిల్ రాజు, ఏఎం రత్నం, అశ్వనీదత్, యలమంచిలి రవిశంకర్, నవీన్ ఎర్నేని, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), భోగవల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సురేశ్ బాబు, సుప్రియ, బన్నీ వాస్, ఎన్వీ ప్రసాద్, నాగవంశీ, టీజీ విశ్వప్రసాద్, వంశీకృష్ణ ఈ మధ్యాహ్నం విజయవాడలోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అప్పటికి క్యాబినెట్ సమావేశం ముగించుకుని వచ్చిన పవన్ కల్యాణ్... సినీ నిర్మాతలతో భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన సమావేశంలో ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. పిఠాపురంలో గెలిచి ఏపీ డిప్యూటీ సీఎం అయిన సందర్భంగా పవన్ కల్యాణ్ ను నిర్మాతలు అభినందించారు. మంత్రిగానూ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

### లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం

# చేసిన పురందేశ్వరి, బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

లోక్‌సభ సభ్యులుగా దగ్గుబాటి పురందేశ్వరి, బండి ప్రమాణ స్వీకారం చేశారు. ఇద్దరూ కూడా తెలుగులో ప్రమాణం చేశారు. వీరితో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి ట్వీట్ చేశారు. "18వ లోకసభకు పార్లమెంట్ సభ్యురాలిగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారి నాయకత్వంలో వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం" అని ఆమె తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

### నీట్ పీజీ పరీక్ష వాయిదాపై

# కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

ఎన్డీయే అంటే నేషనల్ డిజాస్టర్ అలయన్స్ అని కొత్త అర్థం చెప్పారు. అన్నింటికీ కారణం వారే అన్నారు. జూన్ 4న నీట్ యూజీ పరీక్ష లీక్ అయిందని... జూన్ 19న పరీక్షను క్యాన్సిల్ చేశారని తేదీలతో పాటు పేర్కొన్నారు. జూన్ 21న సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ పోస్ట్ పోన్ చేశారని పేర్కొన్నారు. జూన్ 22న నీట్ పీజీటీని చివరి నిమిషంలో పోస్ట్ పోన్ చేసినట్లు ట్వీట్‌లో తెలిపారు.

# 7 కీలక అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేయాలి

మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు...

మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీకి మంత్రివర్గ ఆమోదం, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుకు మంత్రివర్గ ఆమోదం, ఏప్రిల్ నుంచి వర్తించేలా రూ.4 వేల పెన్షన్ పెంపునకు క్యాబినెట్ ఆమోదం... పెండింగ్ బకాయిలు కలిపి జులై 1న ఇంటివద్దే రూ.7 వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గ ఆమోదం, రాష్ట్రంలో గంజాయి కట్టడికి హోంమంత్రి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ... సభ్యుడిగా నారా లోకేశ్ , 7 అంశాలపై శ్వేత పత్రాల విడుదలకు మంత్రివర్గ నిర్ణయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, లా అండ్ ఆర్డర్, పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం అంశాలపై శ్వేతపత్రాల విడుదల , వైద్య ఆరోగ్య యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ, పెన్షన్ల పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు.

## నీటి కోసం దీక్ష: క్షీణిస్తున్న ఢిల్లీ మంత్రి 'ఆతిషి' ఆరోగ్యం





న్యూఢిల్లీ: తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఢిల్లీకి హర్యానా ప్రభుత్వం మరింత నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీ మంత్రి అతిశీ చేపట్టిన దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. సోమవారం(జూన్24) ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆమె ఆరోగ్యం క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని సూచించారు. ఈ సందర్భంగా ఆతిశీ మీడియాతో మాట్లాడారు. తన రక్తపోటు, చక్కెర స్థాయిలు పడిపోతున్నాయని చెప్పారు. బరువు తగ్గానని తెలిపారు. దీని వల్ల భవిష్యత్తులో తన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. అయినా తాను ఢిల్లీ ప్రజల తరపున పోరాడతానన్నారు. హర్యానా ప్రభుత్వం ఢిల్లీకి మరింత నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ హర్యానా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని కూడా ఢిల్లీకి విడుదల చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల ఢిల్లీలో 28 లక్షల మంది ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరోవైపు ఆతిశీ దీక్షకు మద్దతుగా క్యాండిల్‌లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ తెలిపింది.

### మళ్లీ మంచిరోజులొస్తాయి..

### ధైర్యంగా ముందుకెళ్దాం: వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి



కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం, మళ్ళీ మంచిరోజులు వస్తాయి" అని వైఎస్ జగన్ అన్నారు.

పులివెందుల పర్యటనలో భాగంగా.. వైఎస్ జగన్‌కు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. మూడు రోజులపాటు భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో జగన్ మమేకమయ్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అలాగే.. పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. "కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు. పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉంది. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు పార్టీ తోడుగా ఉంటుంది" అని జగన్ భరోసానిచ్చారు. అలాగే.. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు, నేతలకు అండగా నిలబడాలని ప్రజాప్రతినిధులకు జగన్ సూచించారు.

# ప్రభుత్వ సిబ్బందితో అందించాలా?వాలంటీర్లతో పంపిణీ చేయాలా?



అమరావతి : ప్రభుత్వ సిబ్బందితో అందించాలా?వాలంటీర్లతో పంపిణీ చేయాలా? ఏపీలో కొత్త ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ పై కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచుతూ ఫైల్ పై చంద్రబాబు సంతకం చేసిన సంగతి తెలిసింది. ఈనెల నుంచి నాలుగు వేల రూపాయల పింఛన్ లబ్ధిదారులకు అందం ఉంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఏప్రిల్ నుంచి ఈ పెంపుదల వర్తింపజేయనున్నారు. నాలుగు వేల రూపాయల పింఛన్ మొత్తంతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెల కు సంబంధించి పెండింగ్ మూడు వేల రూపాయలు అందించనున్నారు. మొత్తంగా కలిపి రూ.7000 పింఛన్ లబ్ధిదారులకు అందనుంది. అయితే వాలంటీర్లతో పంపిణీ చేయాలా? ప్రభుత్వ సిబ్బందితో అందించాలా? అన్నదానిపై చర్చ జరుగుతోంది.ఈ ఎన్నికల్లో పింఛన్ల అంశం ప్రధాన హామీగా మారింది. రాము అధికారంలోకి వస్తే పింఛన్ మొత్తాన్ని 3,500 పెంచుతామని జగన్ హామీ ఇచ్చారు. అది కూడా రెండు విడతల్లో 250 చొప్పున పెంచుతామని చెప్పుకొచ్చారు.అయితే చంద్రబాబు మాత్రం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నాలుగు వేల రూపాయల పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చారు. అది కూడా ఏప్రిల్ నుంచి మూడు నెలల పాటు పెండింగ్ మొత్తాన్ని కూడా జూలైలో చెల్లిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పుడు టిడిపి అధికారంలోకి రావడంతో జూలై 1న పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచుతూ అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. కొత్త పింఛన్ పుస్తకాలతో పాటు నగదు అందించాలని ఆదేశించారు.వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు ?4,000 పింఛన్ అందునుంది. అదేవిధంగా ట్రాన్స్ జెండర్లు, గీత కార్మికులు, మత్స్యకార వర్గాలకు 4000 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దివ్యాంగులకు మూడు వేల నుంచి 6 వేలకు, పూర్తిస్థాయి దివ్యాంగులకు ఐదు నుంచి 15 వేలకు పింఛన్ మొత్తాన్ని పెంచనున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి ఐదు వేల నుంచి పదివేలకు పింఛన్ మొత్తాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల ఒకటి నుంచి ఈ పెంపుదల అమలు కానుంది. అయితే ఈ పింఛన్లను వాలంటీర్ల ద్వారా అందించాలా? లేకుంటే సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలా అన్నది ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 24న జరిగే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనుంది. ఈనెల పెన్షన్లకు సంబంధించి ఎటువంటి నగదు సమస్య లేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జూలై 1న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కూటమి నేతలు ఆలోచన చేస్తున్నారు. ఇందుకు సంబంధించి వేదిక ఖరారు చేయనున్నారు. అటు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ వేడుకను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం డిసైడ్ అయ్యింది.



# పొలం పనులతో కేసీఆర్ బిజీ బిజీ

హైదరాబాద్: తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాభవం పాలైన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీనిచ్చిన బీఆర్ఎస్....లోక్ సభ ఎన్నికలలో మాత్రం చతికిలబడింది. కనీసం ఒక్క స్థానం కూడా గెలవలేకపోవడం కేసీఆర్ కు షాకిచ్చింది. ఈ క్రమంలోనే ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంపై ఫోకస్ పెట్టారు. సరికొత్త పంటలు, విధానాలతో వ్యవసాయం చేయడంలో కేసీఆర్ బిజీ అయ్యారు. స్వతహాగానే రైతు అయిన కేసీఆర్...ఖాళీ సమయాల్లో తన పొలంలో కాయగూరలు పండించడం హాబీగా పెట్టుకున్నారు. సీఎంగా బిజీగా ఉన్నా...వ్యవసాయానికి ఎంతో కొంత సమయం కేటాయించేవారు. ఈ క్రమంలోనే గతంలో వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ పసుపు, వెల్లుల్లి, ఆలుగడ్డలు, క్యారెట్, క్యాప్సికం వంటి పంటలను పండించారు. తాను పంటలు పండిస్తున్నానని కేసీఆర్ గతంలో స్వయంగా చెప్పారు. ఇటీవల మోకాలి ఆపరేషన్ తర్వా త కోలుకున్న కేసీఆర్...పుచ్చకాయ, బొప్పాయి పంటలకు సంబంధించి ఓ విత్తనాల షాపు యజమానితో మాట్లాడిన ఆడియో వైరల్ గా కూడా మారింది. ఇక, తాజాగా గాయం నుంచి పూర్తిగా తాను కోలుకోవడంతో వ్యవసాయంపై ఫుల్ ఫోకస్ పెట్టబోతున్నట్టుగా తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు కూడా ముగియడంతో ఇప్పుడు తనకు కాస్త ఖాళీ సమయం దొరికిందని కేసీఆర్ భావిస్తున్నారట. బొప్పాయితో పాటు ఆర్గానిక్ పద్ధతిలో మరిన్ని కాయగూరలు, పంటలు పండించేందుకు కేసీఆర్ రెడీ అవుతున్నారట. ఈ క్రమంలోనే కొత్త కొత్త వరి వంగడాలను తెచ్చి పొలంలో కేసీఆర్ నాట్లు వేయించారని తెలుస్తోంది. షుగర్ ఫ్రీ రైస్ కోసం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. ఇక, ఉద్యాన పంటలు, సీజన్ తో సంబంధం లేకుండా దొరికే పండ్లు, కూరగాయలు, ఆర్గానిక్ కూరగాయల సాగుపై కేసీఆర్ ఫోకస్ పెట్టారని తెలుస్తోంది. ఇందుకోసం కేసీఆర్ పక్కాగా తన పొలంలో భూసార పరీక్షలు కూడా చేయించారట. సారవంతమైన భూమి ఎక్కడ ఉంది అనే అంశంపై తన పనివారికి అవగాహన కూడా కల్పించినట్టుగా తెలుస్తోంది. తేలికపాటి వర్షాలతో సైతం పంటలు పండించే విధానంపై కూడా కేసీఆర్ దృష్టి సారించారట. ఇటీవల పొలం గట్టుపై కేసీఆర్ కూర్చుని తన పంటలను పరిశీలిస్తున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. తెలంగాణ ఫార్మర్ సీఎం కేసీఆర్ ఇప్పుడు ఫార్మర్ గా కూడా మారారని సోషల్ మీడియాలో టాక్ వస్తుంది.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



అమరావతి: ఏపీలో కొత్త ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు పైన ఫోకస్ చేసింది. అందులో భాగంగా ఇప్పటికే రూ 4వేలకు పెన్షన్ పెంపు అమలు పైన ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కొనసాగింపుగా సూపర్ సిక్స్ లో మరో హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఇప్పుడు అడుగులు పడుతున్నాయి. ఈ పథకం అమలు పైన నివేదికలు తెప్పించుకుంటున్న ప్రభుత్వం.. అమలు కోసం ఒక ముహూర్తాన్ని ఖరారు చేసినట్లు సమాచారం.

**మరో హామీ అమలు దిశగా**

ఏపీలో కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలతో ముందుకు వెళ్తోంది. ఇప్పటికే అధికార యంత్రాంగం ప్రక్షాళన ప్రారంభించింది. కొత్త అసెంబ్లీ కొలువు తీరింది. గత ప్రభుత్వ పథకాల పేర్లను మార్పు చేసింది. కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తోంది. ఇదే సమయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు మొదలైంది. పెన్షన్ రూ 4 వేల పెంపు, అన్నా క్యాంటీన్ల అమలు దిశగా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..ఇతర హామీ లపై ఫోకస్ చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు సందర్శించిన చంద్రబాబు..అమరావతి నిర్మాణం పైన 24న జరిగే మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు.

**నివేదిక కోరిన ప్రభుత్వం**

టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు పై అడుగులు పడుతున్నాయి. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన ద్వారకా తిరుమల రావుకు ఆర్టీసీ ఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఈ పథకం అమలును ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటంతో ఆర్టీసీ బాధ్యతలను డీజీపీ వద్దే కొనసాగిస్తోంది. ఇక..ఇప్పటికే కర్ణాటక, తెలంగాణలో ఈ పథకం అమలు పైన నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. ఆ రాష్ట్రాల్లో ఈ పథకం అమలు ద్వారా ఆర్ధిక భారం, సమస్యలు, నిర్వహణా లోపాల పైన అధికారులు పూర్తి స్థాయి నివేదిక కోరారు.

**అమలు ముహూర్తం**

ఏపీలో ఈ పథకం అమలు చేయాలంటే కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ యూనియన్లు ప్రభుత్వానికి నివేదించాయి. రోజు వారీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య, దూరం ఆధారంగా ప్రభుత్వం ఈ పథకం అమలుకు వీలుగా మార్గదర్శకాలను జారీ చేయనుంది. అయితే..పథకం ప్రారంభించిన తరువాత సమస్యలు రాకుండా ముందుగానే వాటి పైన ఒక అంచనాతో నిర్ణయాలు ఉండాలని భావిస్తోంది. ఇందు కోసం ఇప్పటికే ప్రభుత్వం వద్ద సిద్దంగా ఉన్న సమాచారం పరిశీలిస్తూ..అదనపు వివరాలు సేకరిస్తోంది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

### 'కేరళ'ను 'కేరళం'గా మార్చాలని

# కోరుతూ అసెంబ్లీలో తీర్మానం

### గతంలోనే కేంద్రానికి తీర్మానం పంపించిన కేరళ ప్రభుత్వం

### సవరణలు కోరుతూ తిప్పిపంపిన కేంద్రం

### సవరణలు చేసి తీర్మానం ప్రవేశపెట్టిన కేరళ ప్రభుత్వం



ఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చడానికి రాజ్యాంగ సవరణను తీసుకురావాలని కేంద్రాన్ని కోరుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించిన దాదాపు ఏడాది తర్వాత, సోమవారం చిన్న చిన్న సవరణలతో అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. సవరణలు కోరుతూ కేంద్రం నాటి తీర్మానాన్ని వెనక్కి పంపించింది. దీంతో సభ సవరణలు చేస్తూ తీర్మానం చేసింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రాన్ని అధికారికంగా 'కేరళం'గా మార్చడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. పేరు మార్పునకు చెందిన తీర్మానాన్ని ఆమోదం కోసం త్వరలో కేంద్రానికి పంపనున్నారు.

### శ్రీశైల మల్లికార్జునస్వామి వారిని

# దర్శించుకున్న భట్టివిక్రమార్క

### రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### ఇరురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు వెల్లడి

### తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తికి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి

### శ్రీశైలంలో తెలంగాణ డిప్యూటీ సీఎం



హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తాను స్వామివారిని మొక్కుకున్నానని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం ఆయన కుటుంబసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేశ్, మెగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఇరురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రుతుపవనాలు బలంగా వీచాలని... పంటలు బాగా పండాలని... వర్షాలు పడాలని కోరుకున్నట్లు చెప్పరు. తెలుగువారందరి జీవితాల్లో వెలుగులు నిండాలని తెలంగాణ ప్రభుత్వం తరపున దేవుడిని కోరుకున్నానన్నారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా వారి జీవితాల్లో వెలుగులు నింపాలని... మంచిపేరు తీసుకురావాలని మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నానన్నారు.

విద్యుత్ ఉత్పత్తికి కొరత లేకుండా చర్యలు

తెలంగాణలో 2029–30 వరకు విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు భట్టివిక్రమార్క చెప్పారు. రుతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దల ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సాధక ప్రాజెక్టులతో మన జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధికస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంట్ కోత లేదన్నారు.

## బొబ్బిలపాడు గ్రామంలో అంగన్వాడీలు ప్రీ ప్రైమరీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** చందర్లపాడు మండలం, బొబ్బిలపాడు గ్రామంలో, అంగనవాడిలు గ్రాడ్యుయేషన్ డే,ఘనంగా నిర్వహించారు, నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చందర్లపాడు మండలం, బొబ్బిళ్ళపాడు గ్రామంలో అంగనవాడీలు ప్రీ ప్రైమరీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిపించారు, సిడిపిఓ భాగ్య రేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు సోమవారం బొబ్బిళ్ళ పాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది, సూపర్వైజర్ శ్రీలత, మరియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మరియు లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** సచివాలయం 4వ బ్లాక్ రూమ్ నెం.208లో ఐటీ, విద్యా, ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య

## రాష్ట్ర నాయకులు నీలా అర్జున్ కు విప్లవ జోహార్లు



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్టియు)రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నీలా అర్జున్ ప్రమాదవశాత్తు యాదాద్రి భువనగిరి జిల్లా రాజుపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో నిన్న మరణించారు.కామ్రేడ్ నీలా అర్జున్ అకాల మృతికి ఐఎఫ్టియు అనుబంధం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి నాగేశ్వరరావు, జి.అనురాధ ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలు ఉద్యమాలు కా.నీలా అర్జున్ ఎంతో చురుకైన పాత్రను పోషించాడని వారు తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలు కోసం కృషి చేస్తూనే యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలు ఆయన నిర్వహించాడని కామ్రేడ్ అర్జున్ హమాలి భవన నిర్మాణ,ఆటో,మోటారు,గ్రామ పంచాయతీ,మున్సిపల్ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశాడని వారు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ భవన, నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్ టియు)రాష్ట్ర నాయకుడిగా ఎన్నిక చేయబడిన కా.నీలా అర్జున్ జిల్లాలో ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని బలోపితం చేయడం కోసం ఎంతో కృషి చేశారని నాగేశ్వరరావు, అనురాధలు తెలిపారు. కార్మిక ఉద్యమంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్టియు అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారిన శక్తుల నుండి ఉద్యమాన్ని రక్షించడంలో ముందున్నాడని వారు తెలిపారు. నీలా అర్జున్ ఆకస్మిక మరణం వల్ల తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు,యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్టియు పురోగతికి తీవ్ర నష్టకరమని వారు తెలిపారు.

## ఒకే విడతలో రెండులక్షల రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం



తిరుమలగిరి**(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా మాటిస్తే కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య అన్నారు. ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి పంటకు నీరందించాలని, ప్రతి చేనును తడపాలని రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ నూతన ప్రాజెక్టులకు సైతం శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా రెండు లక్షల రూపాయల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కు మరియు, రాష్ట్ర క్యాబినెట్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఒకేసారి రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం అభినందనీయం

### తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్



నర్సాపూర్**(గౌతమ్ న్యూస్ ):** ఏకకాలం ఒకేదపాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఎంతో అభినందనీయమనీ తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొళ్ల మైసయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రుణమాఫీ చేస్తామని పేర్కొనడం, అదేవిధంగా ఎన్నికల ప్రచార సభలలో కూడా రైతులు తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేయడానికి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీకి శ్రీకారం చుడతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రుణమాఫీ అంశం చర్చించి దానిని ఆమోదించడం పట్ల రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మైసయ్య యాదవ్ గుర్తు చేశారు. త్వరలోనే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయడం పట్ల సీఎం రేవంత్ కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరపున అదేవిధంగా జిల్లా రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు, హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టిన పథకాలన్నీ నెరవేర్చాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ అలాగే ఈ ప్రాంత రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# వేదాద్రి - కంచల ఎత్తిపోతలను బాగు చేయండి



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** పథకం పునరుద్ధరణ కొరకు 15 కోట్ల మంజూరుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖ వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేసి రైతులకు తక్షణమే నీరు ఇవ్వాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖను సీఎం చంద్రబాబుకు, ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు అందజేసారు. శనివారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన పిమ్మట ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడును అసెంబ్లీ లో కలిసి లేఖను అందజేసారు. ఈ క్రమంలో గత టీడీపీ హయాంలో నిరాటంకంగా సాగిన ఎత్తిపోతల పథకం వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మూలనపడిందని



ముఖ్యమంత్రికి వివరించారు. నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని సౌమ్య కోరారు. గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకంపై దృష్టి సారించకపోవటం శోచనీయమన్నారు. అనంతరం జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి వినతిని అందించారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గంలోని నందిగామ, చందర్లపాడు మండలాల్లోని ఆయకట్టు ప్రాంతంలో అత్యధికంగా సాగునీరు ఈ స్కీం ద్వారా అందుతోందని, గత వైసీపీ హయాంలో పంపుల వైఫల్యం మరియు ఇతర పెద్ద మరమ్మతుల కారణంగా గత 3 సంవత్సరాల నుండి పనిచేసే పరిస్థితిలో లేదన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యను పరిష్కరించడానికి మరియు 17366 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడానికి హామీ ఇవ్వడానికి వేదాద్రి - కంచల ఎల్ఐ స్కీమ్ పునరుద్ధరణ కోసం రూ.15.00 కోట్ల నిధులను మంజూరు చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు.


# భూ సమస్యలు పరిష్కారం అయ్యేనా!!

## కొత్త రెవెన్యూ చట్టం అమలు సాధ్యమేనా!!

## దగా చేసిన ధరణి,!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను వెంటనే ఆగ మేఘాల మీద పరిష్కరిస్తామని ఒక సెంటు భూమి కూడా తేడా లేకుండా రైతుల మధ్య గొడవ లేకుండా శాటిలైట్ సర్వే ద్వారా భూ సర్వే ను చేపడుతున్నామని అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రకటనలు హామీలకే పరిమితమయ్యాడు , ఏ ఒక్క సమస్య కూడా



గత ప్రభుత్వ హాయంలో పరిష్కారం కాలేదని రైతులు అంటున్నారు, ధరణి పోర్టల్ తీసుకొచ్చిన ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ధరణి దగా చేసిందని విమర్శలు వస్తున్నాయి అంతేకాక ఆర్ ,ఓ ,ఆర్ చట్టాన్ని రద్దు చేస్తూ ఆర్డీఓ రెవెన్యూ కోర్టు కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న లక్షలాది భూ తగాదాలను రెవెన్యూ కోర్టులను రద్దు చేసింది, వెంటనే గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ట్రిబునల్ కోర్టులను ఏర్పాటు చేసి ఎక్కడ కూడా భూతగాదాలు లేకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయా జిల్లాలోని జిల్లా కలెక్టర్లు ట్రిబునల్ కోర్టుల్లో కేసులు పరిష్కరించకుండా తూతూ మంత్రంగా మొక్కుబడిగా కేసులు నడిపించి వాదులకు ప్రతి వాదులకు, ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా వాదోపవాదాలు వినకుండా రికార్డులను పరిశీలించి ఏకపక్షంగా తీర్పులు చెప్పడం జరిగింది, ఎక్కువ శాతం కేసులు సివిల్ కోర్టుకు వెళ్ళమని ట్రిబినల్ ఆర్డర్ జారీ చేసింది, ఈ తతంగం వ్యవహారం ఎంతవరకు సమంజసము ఈ విషయం పట్ల గత ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది, దీనివల్ల గత టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది, అంతేకాక భూముల తగాదాలు గెట్లు, బాట పంచాయతీలు ఈ రాష్ట్రంలో రైతులను పట్టిపీడిస్తున్నాయి అయినా కూడా గత ప్రభుత్వం శాటిలైట్ సర్వే ద్వారా లేకుండా ఒక్క సెంటు భూమి కూడా తేడా లేకుండా అక్షాంశాలు రేఖాంశాల పేరుతోనా కొలతలు సర్వే చేస్తామని చెప్పి అందుకోసం 300 కోట్ల రూపాయలు నిధులను మంజూరు




చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఎక్కడ కూడా శాటిలైట్ సర్వే భూముల సర్వే జరగలేదు, దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల కాలం గడిచినా భూములను రీ సర్వే చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి, గత సంగతి ఆ విధంగా ఉన్నప్పటికీ మళ్లీ ఇటీవల నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మధ్యకాలంలో రైతు ప్రభుత్వంగా ప్రజాపాలన ప్రజల ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ 2 లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసనిధులు ఎకరాకు 7500 చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో గత ప్రభుత్వం అవలంబించిన రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి ధరణి పోర్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ భూ తగాదాలు లేకుండా భూ సర్వే శాటిలైట్ సర్వే చేస్తామని చెప్పినప్పటికీ రైతాంగం నమ్మలేకపోతున్నారు, అంతేకాక ఈ రాష్ట్రంలో రెవెన్యూ కోర్టులు రద్దుచేసిన గత ప్రభుత్వం ట్రిబ్యునల్ కోర్టులను ఏర్పాటు చేసి న్యాయం చేయలేదు. మళ్ళీ కాంగ్రెస్



ప్రభుత్వం ట్రిబ్యునల్ కోర్టుల పేరుతో ముందుకు వస్తుంది 2020 సంవత్సరం ఆర్, ఓ ,ఆర్ చట్టాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది పాత చట్టం లో సమస్యలు పరిష్కారం కాలేదు కాబట్టి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడానికి 2024 ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా రూపకల్పనలో రాష్ట్ర మంత్రివర్గం అధికారులు అడుగులు ముందుకేస్తున్నారు, గత ప్రభుత్వంలో ట్రిబ్యునల్ కోర్టులో స్పష్టత లేదని భావించి భూ తగాదాలు ఇప్పటికి దర్శనమిస్తున్నాయని కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలోని 18 లక్షల ఎకరాల భూములు పార్ట్ బి లో ఉన్నాయని 9 లక్షల సదా బైనమాలు, పెండింగ్లో ఉన్నాయని పట్టా భూములతో పాటు అసైన్డ్ భూములు , మిస్సింగ్ సర్వే నెంబర్లు ఇనాం భూములు, పెండింగ్ లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది, అందుకే 2020 ఆర్, ఓ ఆర్ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త రెవెన్యూ చట్టానికి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది, ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని 24 లక్షల ఎకరాల భూములు రైతులు సాగుకు నోచుకోలేకపోతున్నారు, వీటితోపాటు ధరణి పోర్టల్లో సమస్యలను కూడా పరిష్కరించే దిశగా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది, కానీ గత ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల కాలం పాటు చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత కాలంలో రైతాంగ సమస్యలు తగాదాలు ధరణి పోర్టలో నెలకొన్న సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తుందని రైతులు ప్రశ్నిస్తున్నారు, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అసైన్డ్ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయి, మరికొంతమంది పేద రైతులు తెలిసి తెలవక అసైన్డ్ భూములను కొనుగోలు చేశారు, ఎలాంటి భూమి లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం వెంటనే అసైన్డ్ భూములపైన యాజమాన్య హక్కులు కల్పించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద రైతులు భూమి కొనుగోలు చేస్తే వాళ్ళ పేరుమీద పట్టాలు జారీ చేస్తామని అసైన్డ్ భూములపై పూర్తి అధికారాలు కల్పిస్తామని చెప్పిన విషయం కూడా రైతులు గుర్తుచేస్తున్నారు, చెప్పడం వరకే గత ప్రభుత్వం పనితీరు, కానీ అమలు కాలేదు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తక్షణమే కొత్త రెవెన్యూ చట్టం తీసుకురావడానికి వేగవంతంగా అడుగులు ముందుకేస్తుంది, కాలయాపన చేయకుండా అమలు చేయాలని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వీటితోపాటు భూముల సర్వే శాటిలైట్ సర్వేను వెంటనే చేపట్టాలని కోరుతూ ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు, చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే విధంగా లేకుండా గత ప్రభుత్వాన్ని కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన పాలన అందించాలని మాయమాటలతో కాలం గడుపుకునే పద్ధతి ఉపసంహరించుకోవాలని రైతులు కోరుతున్నారు, ఎప్పుడు భూ సమస్యలు పరిష్కారమవుతాయో ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ధరణి పోర్టల్ పూర్తిగా రద్దు చేయాలని వెంటనే 2024 కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించాలని అప్పుడే ప్రభుత్వం పైన విశ్వాసం కలుగుతుందని అంటున్నారు, రాష్ట్రంలోని రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయాలలో జిల్లా కేంద్రంలోని భూముల సర్వేకు సంబంధించిన ల్యాండ్ సర్వే రికార్డు అధికారుల దగ్గర ఎలాంటి సర్వేకు సంబంధించిన టిఫన్, గ్రామ నక్ష, నక్కలు దొరకపోవడం దారుణం అదేవిధంగా రెవెన్యూ కార్యాలయాలలో కూడా పాత పహానిలు ఆర్ఓఆర్ పుస్తకాలు, 1 బి, కాస్ర్త పహాని, అందుబాటులో లేకపోవడమే రెవెన్యూ అవినీతికి నిదర్శనం విషయపైన ప్రభుత్వం రెవెన్యూ కార్యాలయంలోని పత్రాలను జిల్లా కేంద్రంలోని సర్వే అధికారుల దగ్గర ల్యాండ్ రికార్డ్ సంబంధించిన భూముల సర్వే మ్యాపులు పైన విచారణ జరిపించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, చట్టాలు మార్చడం క్యాబినెట్ ఉపసంఘం పేరుతోనా ఈ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఈ రాష్ట్రంలోని వ్యవసాయ భూములతో పాటు అసైన్డ్ భూములు, ఇనాం భూములు, పట్టా భూముల సమస్యతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పనిచేసే పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు, అంతేకాక వ్యవసాయ భూముల సర్వే చెయ్యక గత 75 సంవత్సరాల కాలం నుంచి భూముల పంచాయతీలు హద్దులు ,గేట్లు, బాట, తదితర సమస్యలను శాటిలైట్ సర్వే ద్వారా వెంటనే పూర్తి చేయాలని రైతుల కోరుతున్నారు ,ఈ విషయం పైన ముఖ్యమంత్రి తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో స్వయంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేయడానికి రైతులు ముందుకు వస్తున్నట్లు తెలుస్తుంది,

## శంషాబాద్ లో చిత్తపులిగా గుర్తించిన అధికారులు



శంషాబాద్ (గౌతమ్ న్యూస్ ): శంషాబాద్ మండలం ఘన్సిమియగూడ. మొన్న రాత్రి సీసీటీవీ పుట్టేజిలో కనిపించిన జంతువు ను. పులిగా గుర్తించిన అధికారులు సమీపంలో ఉన్న దాని అడుగులను గుర్తించిన అధికారులు పులిగా గుర్తించిన అడవి శాఖ అధికారులు.. పులి కోసం మూడు బోన్లను మరియు 10 సీసీ కెమెరాలు ను ఏర్పాటు చేసిన అధికారులు. సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన అధికారులు

## స్కీముల పేరిట భారీ స్కాములు...ఎడిఎమ్ఎస్

ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం లో జోరుగా మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాలు బంపర్ బహుమతులంటూ బురిడీ ఉచితంగా స్కూటీలు ఇస్తాం అంటూ టోకరా,షోరూమ్ పెడితే 50 వేల కమిషన్ ఇస్తాం అంటూ మోసం చాప కింద నీరులా కోట్ల రూపాయలు దండుకుంటున్న ఘరానా మోసగాళ్లు. లక్ష రూపాయల వాహనం ఉచితంగా ఇస్తున్నామంటూ ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాలు ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరుని వాడుకొని ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సంస్థలు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు ఏటూరునాగారం లో యదేచ్ఛగా భారీ స్కీములు పట్టించుకోని అధికారులు ఏటూరునాగారం ఈజీగా డబ్బులు సంపాదించాలని అమాయక ప్రజలను మోసం చేస్తున్న సంఘటనలు రోజు రోజు కు పేరిగి పోతున్నాయి. సాంకేతిక విజ్ఞానంలో రాకెట్ లో దూసుకుపోతున్న ఈ రోజుల్లో తొందరగా డబ్బు సంపాదించవచ్చని ప్రజలను టార్గెట్ గా చేసుకుని రేచ్చిపోతున్నారు.మాయమాటలు చెప్పి గిఫ్ట్ విహారయాత్రలు డబ్బు కట్టి కొత్త వాహనాలను ఇస్తానంటూ ప్రజలకు అంటగడుతు మంచి వాహనాలంటూ 15000 కట్టు ఉచిత స్కూటీ పేరుతో మోసాలు, స్క్రీముల పేరుతో మోసం చేస్తున్న బైక్ షోరూం యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొవాలని అమాయక ప్రజల ను వీరి మాయలో పడకుండా అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

### ఎంఈఓ సురేందర్.



ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలతో ముడిపడి ఉందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల చేరి చదువుకోవాలని ఎంఈఓ సురేందర్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అర్హతకలిగినఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశమైన మాట్లాడారు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లుజరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత విద్యను సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సాంబశివరావు ఉపాధ్యాయులు శ్రావణ్ సుమన్, సిఆర్పిలు శ్రీ శ్రీధర్ నాయక్ సత్యారావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం



మెట్పల్లి(గౌతమ్ న్యూస్ ): మెట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మెట్‌పల్లి మండల బిఆర్ఎస్ నాయకుల ఆద్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది, మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ గారు అవకాశం కల్పించి కార్యకర్తల కృషితో ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా తీర్పును అవమాన పరిస్తూ పార్టీ మారడం దురదృష్టకరమైన సంఘటన, సత్తా ఉంటే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి గెలవాలని సవాలు చేశారు, ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి , మల్లాపూర్ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, దేవ మల్లయ్య , మాజీ సర్పంచ్ లు పీసు తిరుపతి , కాట శ్రీధర్ , ఆరెళ్ల రాజగౌడ్ , బద్దం శేఖర్, కోరెపు రవి , మాజీ ఎంపిటీసి నోముల గంగాధర్, నాయకులు గడ్డం రాంరెడ్డి , ముదాం నర్సింమ్లు , పుల్ల జగన్ , ముత్యాల నరేష్ , కౌన్సిలర్ బంగారు కళ్ల కిషోర్ , డాకురి వెంకటేష్, కొన్లెపు శ్యామ్ ప్రసాద్ బర్ల అర్జున్, బైరి రవికుమార్ , నరేష్ నందా , మద్దెల నాగేంద్రబాబు , గొర్రె రంజిత్ , కోరెపు వెంకటేష్ , నల్ల భూమేష్ , బందెన రాజు , రోహిత్ మరియు బీ అర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జ్వరాలను నియంత్రించండి

### వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య.

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గారి ఆదేశానుసారము, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సమావేశ మందిరంలో, జిల్లాలోని వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, పారామెడికల్ సిబ్బందికి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై సమీక్ష జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య నిర్వహించారు. ఇందులో భాగంగా,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో, ఉపకేంద్రములలో మౌలిక సదుపాయాల లభ్యత గురించి, మానవ వనరుల గురించి, ఆరోగ్య సేవలు విస్తృతంగా అందించేందుకు కావలసిన సదుపాయాల గురించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకువైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది చే తగిన సలహాలు ,సూచనలు ఇవ్వాలని కోరారు. రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్కరు కూడా జిల్లాలో వైద్య సేవలు అందకుండా మృతి చెందారని వార్తలు రాకుండా ప్రజలకు వైద్యాధికారులు,వైద్య సిబ్బంది నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని,హెడ్ క్వార్టర్స్ విడిచిపెట్టి వెళ్ళకూడదని తెలిపారు. వరద ముంపు ప్రాంతాలలో క్లిష్టతరమైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను దగ్గరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కు తరలించాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు తమ, తమ గ్రామాల ను తరచుగాఇండ్లనుసందర్శించలని,జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు ,మలేరియా రోగ నిర్ధారణ పరీక్షలు జరపాలని, మలేరియా అని నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స ప్రారంభించాలని, చికిత్స అనంతరము కూడా వారిని వారి కుటుంబ సభ్యులను సందర్శించాలని, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలని,అప్పుడే జ్వరాలను మనం నియంత్రించిన వాళ్ళం అవుతామని తెలిపారు. వైద్యాధికారులు ప్రజల యొక్క ఆరోగ్యపరమైన ఇబ్బందులను తెలుసుకొని ,వాటిని నిర్ధారణ పరీక్షలు జరిపించి చికిత్సలు అందజేయాలని, గ్రామాలలోని నాయకులతో సహకారం తీసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్,డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# బంగారానికి 50 లక్షల రుణం!!

### కోట్లు విలువ చేసే భూములకు శూన్యం!!






నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన భారతదేశంలో వివిధ బ్యాంకులు వివిధ రకాల రుణాలు ఇస్తున్నప్పటికీ బంగారం తాకట్టు పెట్టిన ఖాతాదారులకు 50 లక్షల వరకు రుణాన్ని అందిస్తున్నట్లు బహటంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని కానీ ఈ రాష్ట్రంలో భూములకు ధరలు రెక్కలు వచ్చినప్పటికీ ఎకరా కోటి రూపాయలపై మాట ధర



పలుకుతున్న బ్యాంక్ అధికారులు మాత్రం ఎకరాకు 20వేల రూపాయలు కూడా పంట రుణం కింద రైతులకు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి, దేశానికి అన్నం పెట్టే రైతుకు బ్యాంకులు సున్నం పెడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి, బ్యాంకులు ధనవంతులకు కుబేర్లకు మాత్రమే ఉన్నాయని పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు వ్యవసాయ కూలీలకు శాపంగా తయారైనట్లు ఆరోపణలు వస్తున్నాయి,డిజిటల్ ఇండియా మేకింగ్ ఇండియా, విజన్ 20 20 వంటి కార్యక్రమాల పేరుతో నా భారత దేశంలో ఈ రాష్ట్రంలో పరిపాలిస్తున్న ప్రభుత్వాలు దేశానికి వెన్నెముకైనా రైతు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పడానికి ఇదే నిదర్శనం, దేశానికి అన్నం పెట్టే రైతు ఈరోజు దేశానికి అప్పుల పాలై అప్పుల ఊబిలో రైతు ఆత్మహత్యల కింద మరణిస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వాలు చీమకుట్టినట్లు కూడా కావడం లేదని తీవ్రస్థాయిలో రైతులు విమర్శిస్తున్నారు,ఆరు కాలాలు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెరుగుతున్న ఎరువులు క్రిమిసంహారక మందులు వ్యవసాయ పెట్టుబడులకు తట్టుకోలేక రైతులు తల్లడిల్లుతున్న తరుణంలో బ్యాంకు అధికారులు మాత్రం రైతులకు పంట రుణాన్ని ఎకరాకు లక్ష రూపాయలు కూడా ఇవ్వలేని కమర్షియల్ వాణిజ్య బ్యాంక్ అధికారులు, ప్రైవేట్ బ్యాంక్ అధికారులు బంగారం మీద 50 లక్షల వరకు రుణాన్ని ఇస్తామని ప్రచారం నిర్వహించి ఆర్భాటం చేయడంలో ముందంజలో ఉన్నారని పలువురు అంటున్నారు, రైతు ఏ పాపం చేశాడని రైతులకు ప్రతి సంవత్సరం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా సంబంధిత లీడ్ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ బ్యాంక్ అధికారులు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా కూడా పంట రుణాలు ఇవ్వడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, ఒక్క రైతు బ్యాంకులో తన వ్యవసాయ భూమిని రెండు నుంచి ఐదు ఎకరాల వరకు తనకా పెట్టి, బ్యాంకుకు కుదవ పెట్టిన కేవలం 3 లక్షల వరకు మాత్రమే రుణాలు ఇస్తున్నారు, భూమి ధర మాత్రం కోటి రూపాయల పై మాట ఉన్నప్పటికీ పంట రుణం మాత్రం వేల సంఖ్యలో అందుతుందని ఆరోపణలు వస్తున్నాయి, ఈ మధ్యకాలంలో బంగారం ధర పై పైకి పెరిగినంత మాత్రాన బ్యాంక్ అధికారులు 50 లక్షల వరకు రుణం ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు అంటున్నారు,బంగారం ధర ఏ క్షణాన తగ్గిపోతుందో కానీ భూమి ధర మాత్రం ఎక్కరాకో కోటి రూపాయల పైబడి ఉంటుందన్న సంగతి తెలిసి కూడా బ్యాంక్ అధికారులు గానీ ప్రభుత్వం గానీ



రైతులకు సకాలంలో పంట రుణాలను మంజూరు చేయకపోవడం విచారకరమని పలువురు అంటున్నారు, ఇప్పటికైనా ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని బ్యాంక్ అధికారులు ప్రతి రైతుకు ఎకరాకు లక్ష రూపాయల పంట రుణాన్ని మంజూరు చేయాలని ఎలాంటి షరతులు లేకుండా భూమి తాకట్టు పెట్టకుండా రుణాలకు మంజూరు చేయాలని రైతురు డిమాండ్ చేస్తున్నారు, ఈ విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని పలువురు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు,

# కొత్త న్యాయ చట్టాలపై అవగాహన

### భారతీయ న్యాయవ్యవస్థలో నూతన శకం!!

### నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): భారతీయ న్యాయవ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందని బ్రిటిష్ కాలంనాటి చట్టాలలో మూడు చట్టాలను జూలై 3 నుంచి దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులకు ఇప్పటికీ నూతన కొత్త చట్టాల పైన అవగాహన శిక్షణ ఇవ్వడం జరిగిందని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు, ప్రజాస్వామ్య దేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలను సవరించడం జరిగిందని రాజ ద్రోహం చట్టాన్ని దేశద్రోహం గా మార్పు చేయడం జరిగిందని ఆయన తెలిపారు, 2023 డిసెంబర్ నెలలో రాష్ట్రపతి ద్రౌపతి మురుము ఈ చట్టాలకు ఆమోదముద్ర వేశారని భారతీయ న్యాయ సహిత ఏర్పాటు వాద చర్యలు సాయుధ తిరుగుబాటు విధ్వంస కార్యకలాపాలకు దేశద్రోహం వంటి నేరాలకు విధించే శిక్షల గురించి ఈ మూడు చట్టాలు స్పష్టంగా తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు, దేశవ్యాప్తంగా అమరవుతున్న ఐపీసీ భారతీయ న్యాయ స%శీ%హిత, సిఆర్పిసి, భారతీయ నాగరిక సురక్ష సంహిత, ఐ ఈ ఏ, భారతీయ సాక్షి ఆదనీయం మూడు చట్టాలు అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు, ఈ చట్టాల గురించి ఇప్పటికే బీరు ఆఫ్ పోలీస్ రిసర్చ్ అండ్ డెవలప్మెంట్



జ్యుడిషియల్ అకాడమీ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు, బ్రిటిష్ కాలం నాటి చట్టాలలో కొన్ని చట్టాలు మార్పు చేయడం జరిగిందని అందులో భాగంగానే మూడు చట్టాలు కొత్తగా అమలవుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, కొత్త చట్టాలతో పాటు ప్రజలు ప్రజాస్వామ్య దేశంలో ఇప్పటికే అమలవుతున్న ఇండియన్ పోలీస్ యాక్ట్, సి ఆర్ పి సి, వంటి పోలీస్ చట్టాలతోపాటు న్యాయ చట్టాల పైన పూర్తిగా అవగాహన పొందాలని చట్టాలను చేతిలోకి తీసుకొని ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం తగదని ఆయన ఈ సందర్భంగా అన్నారు, రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు ఉన్నప్పటికీ కొంతమంది దుర్మార్గంగా ప్రవర్తిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని విచ్చలవిడిగా గంజాయి, గుట్కా, ధూమపానం మద్యపానంతో పాటు, సారా వంటి మత్తు పదార్థాలను సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ప్రతి గ్రామంలో ఆయా గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరు చట్టాల పైన అవగాహన పొందాలని ఆయన పిలుపునిచ్చారు, నాగర్ కర్నూల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలలో పోలీసులు శాంతి భద్రతల పైన ఎప్పటికప్పుడు నిఘ పెట్టడం జరిగిందని ఈ విషయం ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు, కాలం మారిన చట్టాలు మారిన ప్రజలు ఇప్పటికీ మార్పు రావడంలేదని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు,

# కొత్తగూడెం దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్లతో మంచినీటి పథకం

### ఈనెల 27న శంకుస్థాపనకు రానున్న భట్టి, కోమరెడ్డి, తుమ్మల, పొంగులేటి.

### విలేకరుల సమావేశంలో కూనంనేని.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : కొత్తగూడెం దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్ల సంయుక్త నిధులతో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశిరావు తెలిపారు. సోమవారం స్థానిక తాటిపెల్లి రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి పథకం శంకుస్థాపనకు ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కతో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. కొత్తగూడెంలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇందుకు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేసామన్నారు. కిన్నెరసాని నుండి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధితో పాటు ఇతర ప్రాంతాలకు 150 కి.మీ మేరా నూతన పైపులైన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందు కోసం ఖర్చుయ్యే మొత్తంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు 10 శాతం మున్సిపల్ నిధులు వెచ్చిస్తారని అన్నారు. ఈ నీటి పథకంలో భాగంగా ఇల్లెందు క్రాస్లెడ్ వద్ద 2.65 లక్షల లీటర్ల నీటిని ప్రతి రోజు శుద్ధి చేసే కేంద్రం ఉంటుంది. శుద్ధి చేసిన నీటిని హైలెవల్ ట్యాంకులకు సరఫరా చేసి అక్కడి నుండి ఇంటింటికీ సరఫరా చేస్తారని చెప్పారు. ఇందు కోసం పాతకొత్తగూడెంలో 20 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు, విశ్వనాధ్ కాలనీలో 10 లక్షల లీటర్లు, రామవరంలో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పైపులైన్ల నిర్మాణం సమంయలో పాతపైపులైన్ల లీకులను పూడ్చటంతో పాటు ప్రతీ ఒక్కరికీ నీరు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రజా కట్టడాలు కలకాలం నిలిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా రూ.4కోట్లతో పోస్టాఫీస్ సెంటర్, జివి మాల్ ఏరియాలతో పాటు సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షపునీరు రోడ్లపై నిలవకుండా నేరుగా బైపాస్ రోడ్ కలిసేకిందికి పోయేలా, మరో వైపు గోదుమ వాగులో కలిసే డ్రైనేజీల



డిజన్ చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ముర్రేడువాగుపై రెండో వంతెన పనులు పూర్తి కాగానే ఆ బ్రిడ్జీతో పాటు వేపలగడ్డ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే వంతెనను మరో సారి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముర్రేడు వాగు ఇరువైపులా కోతకు గురికాకుండా రూ.30 కోట్లతో రివిట్మెంట్ కోసం ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సింగరేణి, కేటిపిఎస్ సిఎస్ఆర్ స్కీం నిధులు సక్రమంగా విడుదలయ్యేలా చూసి పాల్వంచతో పాటు కొత్తగూడెంలోన్ని అన్ని ప్రాంతాలకు రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్గా చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని, దీనిపై అధ్యయనం జరుగుతోందన్నారు విమానాశ్రయం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సీతారామ ప్రాజెక్టు జలాలు కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని ప్రతీ ఎకరాకు అందేలా ప్రభుత్వాన్ని కోరామని, అందుకు సానుకూల స్పందన లభించిందన్నారు. కేటిపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో బైపాస్ రోడ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో ప్రభుత్వంతో కూలంకుషంగా మరోసారి చర్చించి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని. కొత్తగూడెం నియోజకవర్గం రాష్టంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేంకు అన్ని విధాలా ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారు.

సింగరేణి పరిరక్షణకు త్యాగాలకైనా సిద్ధం ///- సింగరేణిని ప్రైవేటీ కరణ చేసి బొగ్గు గనులు వేలం వేసేందుకు నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర యోచిస్తోందని, దీనికి ఇక్కడి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సిద్ధపడుతున్నారని, తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణిని కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమే అని కూనంనేని అన్నారు. 80 శాతం ఇప్పటికే ప్రైవేటీ కరణవైపు నడుస్తోందని, కోయగూడెంలో అరవిందో కంపెనీ పనులు చేస్తోందని, రామకృష్ణాపురం, సత్తుపల్లి మైన్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్రలు సాగుతున్నాయన్నారు. గుజరాత్, ఒడిస్సాలో బొగ్గగనులను ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఇక్కడ ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు 2/2 చేశారన్నారు. సింగరేణి పరిరక్షణకు త్వరలో కార్యచర్యణ ప్రకటిస్తామని, ఆమరణదీక్ష చేసి రక్షించుకుంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకన్న, చలగంటి శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాయణ చారి, మునిగడప పద్మ, కాసుల ఉమారాణి, విజయలక్ష్మీ, బండి నర్సింహా, అనీల్, సత్యభామ, విమల, ఆమని, వేణు, ప్రసాద్, దుర్గ, కో ఆప్షన్ సభ్యులు అనురాధ, బుచ్చయ్య, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, బీమా శ్రీధర్, దుర్గాప్రసాద్, మసూద్, రావి రాంబాబు, శ్రీరాములు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని వచ్చిన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (04), 2 బి హెచ్ కే (01),ఇతర శాఖలకు సంబంధించినవి (20), మొత్తం (45) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్సి.హెచ్.మహేందర్ జి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరతగతిన వాటికి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ దారులకు అందరికీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు. జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడం లో పంచాయతీరాజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉండే స్థానిక వనరులను గుర్తించాలని , మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వరదల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు బోట్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని అగ్నిమాపక శాఖ అధికారులను, మండలాల వారీగా రహదారుల పరిస్థితులపై వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్ డి ఎం రాజ్ కుమార్, 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సి.ఈ.ఆర్ క్లబ్ నందు విజ్ఞాన కేంద్రంను పున ప్రారంభించిన


### సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం శాలెం రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సి.ఈ.ఆర్ క్లబ్ నందు గల స్టడీ సెంటర్ ను మరమ్మతులు చేయించి ప్రొఫెసర్ జయశంకర్ విజ్ఞాన కేంద్రం పేరుతో పున ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మరియు కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి మధురవాణి షాలేం రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషకరంగా ఉందని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్నా నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సింగరేణి మరియు ఇతర గవర్నమెంట్ ఉద్యోగ నోటిఫికేషన్ లలో పేర్కొన్న ఉద్యోగాలకు అత్యుత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించుటకు ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. కావున నిరుద్యోగ యువతను ఈ యొక్క కేంద్రం నందు శ్రద్ధతో హాజరై వారి యొక్క విజ్ఞాన పరిజ్ఞానాన్ని మరియు విద్యా నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని తద్వారా అత్యున్నత ఉద్యోగ అవకాశాలను పొందుకోవాలన్నారు. అనంతరం ఈ విజ్ఞాన కేంద్రంకు కావాల్సిన సివిల్ పనులను అలాగే కావాల్సిన ఏ ఇతర సదుపాయాలను సమకూర్చవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు సేవ అధ్యక్షురాలు జి మధురవాణి షాలేం రాజు మరియు ఎస్ ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, సీనియర్ పిఓలు ఎం. మురళి, జి.సంఘమిత్ర, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్, సేవ సెక్రెటరీ వై.అనిత, విజ్ఞాన కేంద్రం నందు శిక్షణ పొందిన పూర్వ విద్యార్థులు, మరియు ఇతర అధికారులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మెడికల్ ఇవన్వాలిడేషన్/ మరణించిన కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేసిన

### సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇవన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు తేదీ:24.06.2024న కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు గారు కారుణ్య నియామక పత్రాల అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం గారు మన సంస్థ సి%ఎ%ఎండి గారి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "18" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియాలో 565 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు, ఎస్ ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, సీనియర్ పిఓ ఎం. మురళి, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె.రాములు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జూనియర్ అసిస్టెంట్ కే.అరవింద్, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

### ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు కొన్ని :



గుండాల మండలం కాచన పల్లి గ్రామానికి చెందిన కుంజ. వెంకయ్య కాచన పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 55/18 లోగల వ్యవసాయ భూమి తనకు అప్పగించవలనని, జడ్జిమెంట్లు వచ్చాయని దీని విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ గుండాల తహసిల్దారుకు ఎండార్స్ చేశారు... లిములకలపల్లి మండలం పొగళ్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధి తాళ్లపాయి పంచాయతీ బూర్గు కోయ గుంపు గ్రామంలో 17 మంది రైతులకు గత 40 సంవత్సరాల క్రితం ఫైనల్ పట్టాలు ఇచ్చారు. వీటిని సర్వే నెంబరు 300/1/1 గతంలో సర్వే చేసి కొంతమందికి పట్టాలిచ్చారు. మిగతా వారికి సర్వే చేయలేదు. తాజాగా ఇక్కడ శాటిలైట్ సర్వే నిర్వహించగా ఫారెస్ట్ పట్టా అని చూపిస్తుంది. మళ్లీ సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని పలువురు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. దీని విషయంలో ములకలపల్లి తహసిల్దార్ కు ఎండార్స్ చేశారు.. షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులుగా పరిగణించి వారికి జీతభత్యాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కు పలువురు వినతిపత్రం అందజేశారు. దీని విషయంలో కలెక్టర్ పరిశీలించి జిల్లా పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు...చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలు, దుకాణదారులు స్థానిక స్టేట్ బ్యాంకు ముందు నుంచి వెళ్లేందుకు దారి లేకుండా స్థానిక వ్యక్తి అక్రమంగా ఆక్రమణ చేశాడని దీని విషయంలో చర్యలు తీసుకోవాలని పలువురు ఫిర్యాదు చేయగా, విచారణ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు.. బూర్గంపాడు కు చెందిన షేక్ రజబలి. రెవిన్యూ శివారు సర్వేనెంబర్ 196/అ,196/ ఆ, 3-12 గుంటల భూమి ఇనాంగా ఇచ్చినారు. ఈ భూమి విషయంలో తాను గతంలో కౌలుకు ఇవ్వగా ,ఆ భూమి అన్యాక్రాంతమై ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా బూర్గంపాడు తాహసిల్దార్ కి ఎండార్స్ చేశారు... జూలూరుపాడు గ్రామం నివాసి షేక్ రహీం మున్నీ. వయసు 58 సంవత్సరాలు. భర్తకు గుండె ఆపరేషన్ అయి ఏడు సంవత్సరాలు అయింది. ఈ నేపథ్యంలో కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా స్వీపర్ గా పనిచేసే అవకాశం కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు.... విద్యానగర్ కాలనీ సర్వేనెంబర్ 161/5 లో గల స్థలం వివాదం కలెక్టర్ కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా అక్రమంగా ఒకరు షెడ్డు నిర్మించి ఉన్నారని దాని విషయంలో న్యాయం చేయాలని కోటా శివశంకర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ పరిశీలించి లీగల్ సెల్ కు ఎండార్స్ చేశారు... ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మధు, దామోదర్ రావు,జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆఫీసు ముట్టడి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరెట్ వద్ద జరిగిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ )ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అంగన్వాడీ లు ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఎండలో నినాదాలు చేస్తూ నీరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పాల్వంచ ఎస్సై రాము , ములకలపల్లి ఎస్సై రాజామలి అద్వర్యంలో బందోబస్తు మహిళా కానిస్టేబుల్స్ తో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఐ సి డి ఎస్ లో 1975నుండి గౌరవ వేతనం పేరుతో అంగనవాడి కేంద్రాలనిర్వహణ చేస్తున్నారు చాలీచాలని తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణ భారంగా జీవితాలను వెలదీస్తున్నారు అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26000 హెల్పర్స్ కు 21000 ఇవ్వాలని గత అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నాము. గత ప్రభుత్వ హయాంలో 24 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చేసిన సమ్మెలో భాగంగా అంగన్వాడి టీచర్లకు 18000 హెల్పర్లకు 15000 ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది ఈనాటి ప్రభుత్వం కూడా అధికారంలో రావడంతో వేతనంపై విధముగా పెంచుతామని ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అదేవిధంగా రిటైర్మెంట్ అవుతున్న టీచర్లకు 10 లక్షలు హెల్పర్లకు 5 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం సమ్మె కాలంలో తెలియపరిచారు కానీ ప్రస్తుత ప్రభుత్వం టీచర్లకు 1,00,000 హెల్పర్లకు 50,000 అని జీవో ఇచ్చారు దీనివలన 45 ఏళ్ల పాటు డిపార్ట్మెంట్ నమ్ముకొని అంగన్వాడి కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది కావున అట్టి జీవోను రద్దుపరిచి సమ్మె కాలంలో హామీలను అమలు పరచాలని , టి ఎ డి ఎ లు , పెండింగ్ ఇంటి అద్దెలు , గ్యాస్ బిల్స్ ,అరోగ్య లక్ష్మి బిల్స్ , ఇవ్వాలి అని అదనపు యాప్స్ ను బి ఎల్ ఓ డ్యూటీ రద్దు చేయాలి అని , అంగన్వాడీ లకు టాబ్స్ ఇవ్వాలి , అని అంగన్వాడీ కేంద్రాలకు బిల్డింగ్స్ , త్రాగు నీరు ,కరెంట్ ఇవ్వాలి అని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని డిమాండ్లు తక్షణమే పరిష్కరించకపోతే చేయకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత వృద్ధుతాం చేస్తామని అయన తెలిపారు ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ను యూనియన్ జిల్లా నాయకులు అందించారు కలెక్టర్ స్పందిస్తూ 10 రోజుల్లో స్థానిక సమస్యలు పరిస్కరం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ జిల్లాఅధ్యక్షులు గోనెమని ,జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ ,ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ ,జిల్లా సమితి సభ్యులు అనుముల సాయి ,పాయం రత్న కుమారి , రూప , సరోజ ,కనకమ్మ , కృష్ణవేణి ,బి ,మాదవి , సావిత్రి , రాజశ్వరి , చిన్నారి , జానికి , నర్సమ్మ ,విజయ , ఇందిరా , సంధ్య , నారం సునీతా , వినోద , అరుణ , మడకం, పి వెంకట రమణ , పద్మ , రమాదేవి , భారతి ,వసంత , నూర్జాన్ , మమత ,శ్రీ లత , తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

### ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.



ఏటూర్ నాగారం**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాపర్: ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ప్రధానంగా గురుకులంలో సీట్ల కోసం అభ్యర్థన, సీఆర్టీ ఔట్సోర్సింగ్ ఉద్యోగాల బదిలీలు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ సమస్యలు మరియు పని అమలుకు సంబంధించిన బిల్లుల పిటిషన్లు ఉన్నాయి. మొత్తం 71 దరఖాస్తులు అందాయి, వాటిలో కొన్ని 1. ముస్మి గ్రామ పంచాయితి కోతగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు దేవేందర్ 5 సిసి రోడ్లు మంజూరి చేసి సహకరించగలరని నా యొక్క మనవి అని దరకాస్తు చేసినారు. 2.ముస్మి గ్రామా పంచాయతి కోతగూడ మండలం



మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు రవీందర్ వ్యవసాయ భూముల కి మట్టి రోడ్డు మంజూరి చేసి సహకరించగలరని దరకాస్తు చేసినారు. 3.ముస్మి గ్రామా పంచాయితి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు దేవేందర్ అన్గోతు రాములు పొలం (పి.ఆర్ రోడ్ నుండి గట్టి రామయ్య పొలం వరకు గ్రావెల్ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 4.ముస్మి గ్రామా పంచాయితి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బోతు రవీందర్ బోత్తకుంట నుండి ఈసం సమ్మయ్య శేలక వరకు గ్రావెల్ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 5. ముస్మి గ్రామా పంచయతి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు రవీందర్ మిస్మి చెరువు కాలువ (పి.ఆర్) రోడ్ నుండి లింగం కుంట వరకు గ్రావెల్ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 6.ముస్మి గ్రామా పంచాయతి కొత్తగూడ మండలమ మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు రవీందర్ పులుసం జలేందర్ శేలక నుండి పులుసం వెంకటేశ్వర్లు శేలక వరకు (గ్రావెల్) రోడ్ నిరమాణం మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 7.వెంకటాపూర్ మండల్ ములుగు జిల్లా కి చెందినా గండం తిరుపతి వర్క్ కాంట్రాక్టర్ ప్రాజెక్ట్ నగర్ నందు 100 మీటర్స్ సిసి రోడ్ వర్క్ పూర్తి ఆయనది కావున దానికి సంబందించిన బిల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 8.పోడెం శోభన్ డివిజన్ అద్యక్షులు ములుగు జిల్లా సర్వాయ్ సారలమ్మ గుడి పెయింటింగ్ మరియు సర్వాయి బుట్టిగూడెం రోడ్ మైనర్ రిపేర్ చేసిన బిల్లు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 9.వాట్టం నర్సింగ రావు ములుగు జిల్లా వారు ఎస్టీఓ ఆఫీస్ మరియు ఐటిడిఏ గోడం ను చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం చేయట గూర్చి దరకాస్తు చేసినారు. 10. శంకరాజు పల్లి గ్రామం ఏటూర్ నగరం మండలం ములుగు జిల్లా కి చెందిన గ్రామస్తులు బొల్లె సమ్మయ్య, గడ్డం పెద్ద బాబు చింత నాగేశ్వర్ రావు మరియు ఇతరులు శంకరాజు పల్లి గ్రామం లో పూర్వం నుండి నివసిస్తున్న ఆదివాసి గిరిజన వంద కుటుంబాలకు పై బడి ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఎఫ్ ఆర్ సి గ్రామా సభ తీర్మాన ద్వార ఇంటి స్థలాలు కేటాయించుట గూర్చి దరకాస్తు చేసినారు. 11.గుమ్మడి దొడ్డి గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా పాయం కనకయ్య తనది పేరు పాపయ్య సుమారు పది సంవత్సరాల నుండి పట్టా ధర పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదు దయ చేసి నాకు పట్టా పాస్ బుక్ ను మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 12.గుమ్మడి దొడ్డి గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా పాయం గౌరమ్మ రాందాస్ గొల్లపురం గ్రామం నందు సర్వ్ నెంబర్: 16/2 లో 2.70 సెట్లు పట్టా భూమి కలదు అట్టి భూమి కి పట్ట పాస్ బుక్ మంజూరి చేయగలరని దరకాస్తు చేసినారు. 13.బొమ్మనపల్లి గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా తాటి బాబు రావు తండ్రి పేరు రామయ్య పట్టా పాస్ బుక్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 14.ఉస్మి గ్రమం కోతగూడ మండలం మబుబాబాద్ జిల్లా కి చెందినా ధనసరి సరోజినీ భర్త తిరుపతి ప్రభుత్వ శాకలో టీచింగ్ లేదా నాన్ టీచింగ్ పోస్టు లో కాంట్రాక్టు బేసిక్ లేదా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదిక ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 15.కాట్రపల్లి గ్రామం శాయం పేట మండలం హనంకొండ జిల్లా కి చెందిన మొట్లపెల్లి వసంత తండ్రి మల్లెష్ కాంట్రాక్టు వర్కర్ గా నియమించుట గూర్చి దరకాస్తు చేసినారు. 16.నర్సాపూర్ పీఏ తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందిన నాలు కృష్ణ టీటీడబ్ల్యూఆర్ఎస్ లో 6వ తరగతి లో అడ్మిషన్ బదిలీ గురించి దరకాస్తు చేసినారు. 17.శేంద్రు తండ కర్లపల్లి గ్రామం గోవిందరావు పేట మండల ములుగు జిల్లా కి చెందినా బానోతు రవి తండ్రి రామచంద్రు మా అబ్బాయి కి ఇంచెర్ల గురుకుల పాటశాల లో సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 18.కోయ వీరాపురం గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందిన కోరం రాజశ్రీ తండ్రి బాబు రావు కాలేజి లో జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 19.కోపుసురు గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందిన కొక్కెం కవిత భర్త సతి బాబు గారు ఇంచెర్ల స్కూల్ లో 5వ తరగతి సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 20. చెందరు తండ గ్రామం గోవిందరావ్ పేట మండలం ములుగు జిల్లా కి చెందినా గుగులోతు ముకేష్ తండ్రి రాజ రామ్ 6వ తరగతి సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ వై.పోచం డిప్యూటి డైరెక్టర్ ఏటూర్ నాగారం గారు టివిఆర్ దామోదర స్వామి ఏవో డిటి అనిల్ , డిటి వెంకన్న , ఎం ఆర్ ఈ జి యెస్ రాజ్ కుమార్ మరియు వివిధ భాగాల సిబ్బంది గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత వైద్యులకు అవగాహన సదస్సు



మానుకోట జిల్లా ప్రతినిధి(**గౌతమ్ న్యూస్ ):** మానుకోట జిల్లాలో గ్రామీణ ప్రాంత వైద్యులకు అవగాహన సదస్సు డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ బి. కళావతిబాయి, డిప్యూటీ డిఎం - హెచ్ఓ డాక్టర్ అంబరీష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్ఎంపి -పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రవీంద్రాచారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎం %డ% హెచ్ఓ , డిప్యూటీ డిఎం - హెచ్ఓ గ్రామీణ వైద్యులకు తగు సూచనలనిచ్చినారు. స్థాయికి మించిన వైద్యం చేయరాదంటూ అబార్షన్లు ప్రోత్సహించరాదని, అర్హత లేకుండా ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్లు నిర్వహించరాదని సూచించారు. అలా ఒకరిద్దరు చేసే పని వల్ల మొత్తం వ్యవస్థకు చెడుపేరు వస్తున్నదని అంటూ గ్రామీణ వైద్యుల సేవలు మంచివే అంటూ స్థాయికి మించిన వైద్యం చేయరాదంటూ పై సూచనలు తప్పక పాటించాలని, రోగ నిర్ధారణ, వైద్య నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలని ప్రస్తుతం మానుకోట ఏరియా ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులున్నారని, మంచి వైద్యం లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా మన జిల్లాలో ఆడపిల్లల శాతం తక్కువగా ఉన్నందున అబార్షన్లను ప్రోత్సహించరాదని ఎవరైన అబార్షన్ చేసినట్లు తెలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదూరి కళాధర్రాజు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నజీర్ అహ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.సర్వర్, ఇసి మెంబర్ భీముడు, జిల్లాలోని అన్ని మండలాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఫిట్ నెస్ లేని బస్సులు నడుపుతున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యల పై కేసులు నమోదు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు




మానుకోట జిల్లా ప్రతినిధి(**గౌతమ్ న్యూస్ ):** ఫిట్ నెస్ లేని బస్సులు నడుపూతు విద్యర్థుల ప్రాణాలతో చలాగాట ఆడుతున్న ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీవో యం.డి గౌస్ పాషా కి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ చాలా పాఠశాలలు వారు నడిపే బస్సు డ్రైవర్లకు లైసెన్స్ లేకున్న నడుపుతున్నారని అన్నారు. దానితో పాటు చాలా పాఠశాలలు డబ్బు మీద ఆశతో కెపసిటి కి మించి విద్యర్థులను ఎక్కిస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారు. బస్సులు శిదిలావస్థకు చేరిన వాటిని మరమత్తులు చేయకున్న ఉపయోగిస్తున్నారని అన్నారు. జిల్లాలో చాలా పాఠశాలలా బస్సులు ఇలాగే ఉన్న రహణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు అన్నారు. ఇది ఇలానే జరుగుతే జిల్లాలో బస్సులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది అన్నారు. ఫిట్ నెస్ లేని బస్సులపై కేసులు నమోదు నాలు చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్చేయకుండా ఉంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, వీరెందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## సొంత గూటికి తెలుగుదేశం పార్టీ నాయకులు



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ గడ్డ మీద పుట్టిన పార్టీ తెలుగు దేశంపార్టీ అని, రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ నిలబడి సత్తాచాటుతుందని బక్కిని నర్సింహులు టిడిపి పొలిట్ భ్యూరో సభ్యులు అన్నారు. సోమవారం కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ అద్యక్షుడి అద్యక్షతన పార్టీ ఆఫీస్ లో జండా పండగ జరిగింది . మెదట నర్సింహులు ఎన్టీఆర్ విగ్రానికి పూలమాల వెసి, జండా ఆవిష్కరించి, ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు అఖండ విజయం సాదించి, ముఖ్యమంత్రి బాద్యతలు చెపట్టినారని, త్వరలో తెలంగాణలో అద్యక్షుడిని నియమించి గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపితంచెస్తారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నిలబెట్టక పోవటం వలన మనస్థాపం చెంది పార్టీ వీడిన భూక్య సునీత మంగీలాల్ టిడిపి మహ-బాద్ ఇంచార్జ్, నెల్లికుదూర్, గూడూరు, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు సోమన్న నాయక్, నాయిని నరేందర్, బీమ నాయక్ లను కొండవకప్పి పార్టీలో చెర్చుకున్నారు. ఈ కారిక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ, మల్కాజ్ గిరి, బోనగిరి పార్లమెంట్ అద్యక్షులు అశోక్ గౌడ్, చారి, కోండపల్లి రామచంద్రమ్మ ఎంపీటీసీ, సత్యనారాయణ, వెంకన్న, వీరన్న నాయక్, సూర్యప్రకాశ్, నర్సింగ రావు, రామాచారి, మండల పార్టీ అద్యక్షులు పాల్గోన్నారు.



## అన్నయ్య జన్మదినం సందర్భంగా తమ్ముడు అవయవదానం



హైదరాబాద్(**గౌతమ్ న్యూస్ ):** యూత్ ఐకాన్ వైవి చౌదరి జన్మదిన వేడుకలను ఆయన తమ్ముడు ఘనంగా నిర్వహించారు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు,పిల్లలకు పౌష్టిక,ఆహారం అందజేశారు అనంతరం అన్న జన్మదిన సందర్భంగా తాను మరణించిన తర్వాత తన రెండు కళ్ళను ఆర్గనైజేషన్నుకు డొనేట్ చేయడానికి ముందుకు వచ్చారు ఈ కార్యక్రమంలో ప్రేమ మాట్లాడుతూ మరణించిన కూడా మరొకరి జీవితంలో వెలుగు నింపుదాం యువత అందరూ అవయవదానానికి ముందుకు రావాలి అని కోరారు రాబోయే రోజుల్లో అవయవ దానం పై మరెన్నో అవగాహన కార్యక్రమాలు చేసి యువతను ముందుకు తీసుకొస్తామని వీటన్నిటికీ మా అన్న ఇన్స్పిరేషన్ అని తెలియజేశారు... అవయవ దానం చేయండి ప్రాణదాతలు కండి ఈ కార్యక్రమంలో దగ్గడ్ ప్రేమ్ టీం వైవిసి సభ్యులు టీం డిఎఫ్ఎస్ టి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వైరు తగిలి పాడి గేదె మృతి



బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** మండల పరిధిలోని చుంచుబంధం తండాలో రైతు ధారావత్ నరేష్ కు చెందిన పాడి గేదె సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. మేతకు వెళ్లగా గాలివానకు తెగి పడిన విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. రూ.80,000 విలువ గల గేదె మృతి చెందిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం తరఫున తమని ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# సమస్యల వలయంగా మానుకోట మున్సిపాలిటీ

### సిపిఐ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్మన్, కమిషనర్, అధికారులు,



వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న పలు సమస్యలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. 2020 24 వరకు మున్సిపాలిటీకి వచ్చిన నిధులు ఏ నిధులతో ఏ పనులు చేశారో తెలపాలి. 4 నాలుగు కోట్ల జనరల్ ఫండ్, 14 ఫైనాన్స్ నిధులు నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లించారు సమాధానం చెప్పాలి. ఓసి క్లబ్ ఎందుకు స్వాధీనం



ఎందుకు చేసుకోవట్లేదో తెలిపి వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆర్ఓబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇంటి నెంబర్లు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న పేదలకు కరెంటు మీటర్లు లేక చిమ్మ చీకట్లో ఉంటున్నారు. వెంటనే ఇంటి నెంబర్లు ఇచ్చి కరెంటు మీటర్లు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఎన్నికలు రెండు, మూడు రోజులు ముందు ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ వారికే 58 జీవో పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు 58 జీవో పట్టాలు వెంటనే ఇవ్వాలి. 59 జీవోలు పట్టాలు ఆలస్యం చేయకుండా వెంటనే ఇవ్వాలన్నారు. నిరుపయోగంగా ఉన్న రోడ్డు స్వీపింగ్ మిషన్, ములుగునూరు తీసే సిల్టింగ్ మిషన్ 75 లక్షలతో తోకొని పక్కకు పెట్టారన్నారు మహబూబాబాద్ 36 వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించి పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న మాట్లాడుతూ 36 వ వార్డు బ్యాంక్ కాలనీ లో గ్రీన్లాండ్ స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేశారని దాని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. క్యాబిన్ రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను 36వ వార్డులో ట్రాన్స్ఫార్మర్లు కు పెన్సిలింగ్ వేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. పాల్గొన్న

# క్వాటర్ సీసాల ధర నిర్ణయించిరు... కానీ స్కూల్ ఫీజుల నిర్ణయించలేకపోయిన రాష్ట్ర ప్రభుత్వం

- ప్రైవేట్ స్కూల్లో దోపిడీని అరికట్టాలి
- బయట మార్కెట్లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్
- జిల్లాల్లో అధికారుల పర్యవేక్షణ కరువు
- ఏకశిల పుస్తకాల గది సీజ్ ఓకే... కానీ. చర్యలేవి...?
- నిబంధనలు పాటించని ప్రవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి
- పర్మిషన్ లేకుండా పుస్తకాల అమ్ముతున్న వారి గుర్తింపును రద్దు చేయాలి
- విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి
- సర్కారు మారిన, విద్యవ్యవస్థలో కనిపించని మార్పు
- ఎల్. కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అధిక ఫీజులు
- ఆదేశాలకే పరిమితమైన డీఈఓ ను సస్పెండ్ చేయాలి
- లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( ఎల్ఎస్ఓ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్






మానుకోట జిల్లా ప్రతినిధి(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ విద్యా సంస్థలలు, పాఠశాల ఆవరణలో జోరుగా అమ్మకాలు తెర లేపరనీ ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షులు గుగులోత్ శివ వర్మ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గుగులోత్ శివ వర్మ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రవేట్ విద్యా సంస్థలు విద్యార్థులు తల్లిదండ్రులకు పాఠ్య పుస్తకాలు కొనాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఫోన్లోకు మెసేజ్లు యజమాన్యం వారు పంపిస్తున్నారు. పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయాలని, జిల్లాలో యదాయచ్చుగా పాత పుస్తకాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు దీనికి కారణం ముందే వారికి మామూలు ముట్టాయి అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ మహబూబాబాద్ జిల్లాలో కొన్ని పాఠశాలలో నర్సరీ విద్యార్థుల పుస్తకాలు 5,000/- నుంచి 10,000/-రూపాయల వరకు అమ్ముతున్నారు అంటే పేద విద్యార్థులు తల్లిదండ్రులు ఎలా కొనుగోలు చేస్తారు అని ప్రశ్నించారు. ఐదు నుంచి పదోవ వరకు విద్యార్థులకు పుస్తకాలు 10,000/- నుండి 20,000 వేల వరకు అమ్మకాలు జరుపుతున్నారు. పాఠ్య పుస్తకాలపై ఒక ధర ఉంటే అమ్మకాలు మాత్రం మరో ధరకు అమ్మకాలు జరుపుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు గత సంవత్సరం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. వీటిని చూసే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని తెలిపారు. వెంటనే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠ్యపుస్తకాలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పాఠశాల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసినా యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### జెఎసి నాయకులు కేయూ విద్యార్థి నాయకులు, ఆధ్వర్యంలో

నర్సంపేట(గౌతమ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులందరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది... ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువలా కార్తీక్ మాట్లాడుతూ ఈ రుణమాఫీవలన రాష్ట్రంలోని చిన్న సన్న కారు రైతులందరికీ లబ్ధి చేకూరుతుందని దీనిపట్ల రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ



అంటే మాట నిలబెట్టుకునే పార్టీ అని రుణమాఫీ



చేసినందుకు రైతులంతా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. రుణమాఫీ చేసినందుకు గాను నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు..... ఈ కేయూ విద్యార్థి నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హరీష్ రావు ని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది చెయ్యని యెడల కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుగడుగునా టిఆర్ఎస్ పార్టీ నాయకులను నిలదీస్తూ వారి ఇండ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గజ్జల మల్లేశం కేయూ జేఏసీ మంద వీరస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సురాసి కృష్ణ డాక్టర్ తీగల ప్రేమ్ కుమార్ మట్టెడ కుమారస్వామి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్ కూతటి సేవాగ్ అరుణ్ రెడ్డి కేయూ విద్యార్థి నాయకులు కందుల శ్రీకాంత్ సురేందర్ వంశీ సాంసంగ్ శ్యాం కుమార్ విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది